RNI NO .TGTEL/25/A4366

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED: TELANGANA సంపుటి :01 సంచిక :02 మంగళవారం 09 డిసెంబర్ 2025 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## తెలంగాణ ఉద్యమ యోధుడు -ముహమ్మద్ బషీర్

(ఉద్యమ స్ఫూర్తిని నిలుపుకున్న ధైర్యవంతుడి కథ -తెలుగు గళం ప్రత్యేక ఫీచర్)




విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

## రూ.25 వేల కోట్లతో తెలంగాణలో గ్రీన్‌డేటా సెంటర్: కరణ్ అదానీ కీలక వ్యాఖ్యలు




## పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురు అంతరాష్ట్ర దొంగలు పరార్




## 8 మంది కాంగ్రెస్ నాయకులు సస్పెండ్...




## హైదరాబాద్‌లో మరో మర్డర్.. యువతిని అత్యంత కిరాతకంగా





## ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగిన మూలాలు హైదరాబాద్‌లోనే..




## ఇంటి పేరు మార్చుకోవడంపై సమంత షాకింగ్ నిర్ణయం ?




## ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు.. క్యాట్ తీర్పు స్టే




# అభ్యర్థి రిలాక్స్.. మద్దతుదారుల్లో మొదలైన టెన్షన్!




గ్రామాల్లో ఆదిపత్య రాజకీయం నేర్పాలన్న సర్పంచ్ పదవి కీలకంగా మారడంతో తమకు అవకాశం లేకున్నా సర్పంచిగా నమ్మకస్తుని పోటిలో నిలిపి గెలిపించుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. స్వల్ప ఓట్ల తేడాతోనే అభ్యర్థుల గెలుపు ఓటముల భవితం ఆధారపడి ఉన్నందున ఒక్క ఓటు మిస్ కాకుండా పోలింగ్‌కు తీసుకెళ్లి ఓటేయించడం వరకు బాధ్యతను మద్దతుదారుడే తీసుకోవడం జరుగుతుంది. రిజర్వేషన్లతో పోటీ చేసిన అభ్యర్థి టెన్షన్ లేకుండా రిలాక్స్ గా ఉంటున్నారు.

ఈ తతంగం పంచాయతీలో రిజర్వేషన్లు సర్పంచ్ గా పోటీ చేయడానికి అవకాశం లేకున్నా తమ మద్దతుదారులను గెలిపించుకొని గ్రామాల్లో తమ రాజకీయ ఆధిపత్యం అలాగే కొనసాగించుకునేందుకు కొన్ని గ్రామాల్లో ఈ తంతు జరుగుతోంది. అందుకు ఉదాహరణ మక్తల్ మండలంలో స్థానిక ఓటర్లై ఉండి బతుకుతెరువు కోసం నగరాలకు వెళ్లిన వాళ్ళ లిస్టును సేకరించి వారు ఎవరి మాట వింటారా అని ఆ వ్యక్తిని వెంటబెట్టుకొని నగరా ల్లో వారు నివసిస్తున్న ప్రాంతాలకు రాత్రిపూట వెళ్లి పోలింగ్ రోజు తమ అభ్యర్థికి ఓట్లు వెయ్యాలని వారి రాకపోకలకు డబ్బులిచ్చి అదనంగా ఓటుకు డబ్బులు ఇచ్చి వస్తున్నట్లుగా సమాచారం.

సర్పంచ్ కు పోటీ చేయాలన్న ధ్యాస లేని వాళ్ళు రిజర్వేషన్ల పుణ్యాన ఆ ఊరిలో రాజకీయం వెలగ పెట్టే బడా నాయకులు తమ వాళ్లను పోటీలో నిలబెట్టి అభ్యర్థి గెలుపుకు వీళ్లే పడరాని పాట్లు పడుతున్నారు. అందులో భాగంగా మండలం లో సంగంబండ, మంతన్ గోడ్, పసుపుల, అనుగోండ, మంతన్ గౌడ్, జక్లేర్, గ్రామాల్లో ఆధిపత్యం చేస్తున్న జిల్లా మండల రాష్ట్ర స్థాయి నాయకులు ఉన్నారు.

# సుచితది గుండెపోటు కాదు.. ఆత్మహత్యనే




కొండాపూర్ మండలం మల్కాపూర్ లో నివాసముంటున్న ప్రభుత్వ టీచర్ అయిన శ్రీనివాస్ తన భార్య సూచిత గుండెపోటుతో మృతి చెందిందనే మాట పూర్తిగా అవాస్తవమని తేలింది. ఇంట్లో ఉరి వేసుకోవడంతో ఆమె మృతి చెందినట్లు పోస్టుమార్టం రిపోర్టులో అసలు విషయం తేలింది. కొండాపూర్ సీఐ సుమన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన శ్రీనివాస్ అతని భార్య సుచితలు గత కొంత కాలంగా ఆస్తి అమ్మకాలు, ఇతర విషయాల్లో తరచూ గొడవపడేవారు. అయితే ఆదివారం కూడా వీరిద్దరి మధ్య గొడవ తారాస్థాయికి చేరింది. దీంతో సుచిత ఇంట్లో ఉన్న బెడ్రూంలోకి వెళ్లి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇది గమనించిన భర్త శ్రీనివాస్ ఏమి చేయాలో తోచని స్థితిలో గుండెపోటు నాటకాన్ని ముందు పెట్టుకున్నాడు.

## రేవంత్ రెడ్డికి అప్పులు ఎలా తీర్చాలో అభివృద్ధి ఎలా చేయాలో చెప్పా కానీ: కేఏ పాల్




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు క్రేఏ పాల్ షాకింగ్ కామెంట్లు చేశారు. గ్లోబల్ సమ్మిట్ కు వచ్చేది అంతా దోచుకునేవాళ్లేనని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికై రెండేళ్లు అయిందన్నారు. సీఎం కాకముందే, అయిన తరవాత రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారన్నారు.

# అన్‌స్టాపబుల్ గా తెలంగాణ రైజింగ్

## సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ రైజింగ్ - అభివృద్ధి యుగానికి శ్రీకారం
- 2047 లక్ష్యాలతో ముందుకు సాగుతున్న రేవంత్ ప్రభుత్వం
- యంగెస్ట్ స్టేట్ నుంచి వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా తెలంగాణ
- ఫ్యూచర్ సిటీ వేదికగా గ్లోబల్ సమ్మిట్ గ్రాండ్ స్టార్ట్
- తరువాతి 10 ఏళ్లలో దేశంలో నంబర్-1 రాష్ట్రం లక్ష్యం
- 1 ట్రిలియన్ నుండి 3 ట్రిలియన్ దిశగా తెలంగాణ పయనం
- తెలంగాణ జీడీపీలో 10% వాటా లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి
- CURE--PURE--RARE మోడల్‌తో సమగ్ర అభివృద్ధి వ్యూహం
- గ్వాంగ్‌డాంగ్ మోడల్ అడుగుజాడల్లో తెలంగాణ ప్రగతి
- చైనా, జపాన్, జర్మనీ మాదిరిగా అభివృద్ధి దిశగా అడుగులు

మిగతా 2 లో

మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆదర్శంగా తమ అభివృద్ధి మార్గాన్ని రూపొందించుకుంటున్నామని, దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. 2047 నాటికి భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 ఏళ్లు అవుతాయని, ఆ సమయానికి మనమేం సాధించగలమో చెప్పాలని నిపుణులను కోరామని ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని తెలిపారు




## తెలంగాణ వ్యాప్తంగా 4 లైన్ల రోడ్లు: మంత్రి కోమటిరెడ్డి




బీఆర్ఎస్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచమంతా గ్లోబల్ సమ్మిట్ వైపు ఆసక్తిగా చూస్తున్నది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులందరం యూనిటీగా పని చేస్తున్నాం.. 2034 వరకు 1ట్రిలియన్ ఎకానమీ, 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నాం..

# 'భయం అవుతుంది అమ్మా'..

## కొడుకు పై ప్రమాదకర ప్రయోగం చేసిన తల్లి.. చివరికి!?




ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుస్తోంది. సోషల్ మీడియాలో లైక్స్, ఫాలోవర్స్ కోసం కొంతమంది విచిత్రమైన స్టంట్స్ చేస్తుంటారు. ప్రాణాలు పణంగా పెట్టి మరీ ప్రమాదకర ప్రదేశాల్లో రీల్స్ చేస్తుంటారు. అంతేకాదు, రీల్స్ మాయలో వారు చేసే ప్రమాదకర స్టంట్స్ ఇతరులకు ఇబ్బందిని కలిగిస్తుంటాయి. పోలీసులు ప్రమాదకర రీల్స్ పై అవగాహన కల్పించినప్పటికీ కొందరిలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఇక సోషల్ మీడియాలో తాము చేసిన పోస్టులకు ఎక్కువ లైక్‌లు రావాలని, వైరల్ కావాలని కొందరు చిత్రవిచిత్ర ప్రయోగాలు చేస్తుంటారు. అంతేకాదు వ్యూస్ మోజులో తమ ప్రాణాలనే, కాదు పక్క వారి ప్రాణాలను సైతం లెక్క చేయరు.

తాజాగా సామాజిక మాధ్యమాల్లో ఓ షాకింగ్ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియో ప్రకారం..

# దళిత విద్యార్థినిపై జరిగిన అవమానకర ఘటనపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- బేటీ బచావో- బేటీ పడావో అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బాలికల భద్రత విషయంలో ఏం చేస్తుంది ?
- దళిత మహిళా స్కాలర్‌పై జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి
- మహిళా విద్యార్థుల భద్రతకు బలమైన వ్యవస్థలు ఏర్పాటు చేయాలి
- విశ్వవిద్యాలయల్లో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతుంది
- ఈ ప్రమాదకర ధోరణిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. -వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



## పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురు అంతరాష్ట్ర దొంగలు పరార్

హనుమకొండ పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురు అంతరాష్ట్ర దొంగలు పరార్ అయ్యారు. ఇతర రాష్ట్రానికి చెందిన నలుగురు గంజాయి నిందితులను నార్కోటిక్స్ పోలీసులు పట్టుకొన్నారు. వారిని హనుమకొండ పోలీసులకు అప్పగించారు. వారు హనుమకొండ పోలీసు స్టేషన్ లాకప్‌లో ఉంచారు. పోలీస్ స్టేషన్ నుంచి సోమవారం తెల్లవారుజామున 5గంటలకు సెంట్రీ డ్యూటీ పోలీసుల కళ్లు గప్పి కంప్యూటర్ రూమ్ వెనుక భాగం డోర్ పగలగొట్టి ముగ్గురు దొంగలు పరార్ అయ్యారు

ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు సీరియస్ కావడంతో పారిపోయిన దొంగలను పట్టుకోవడానికి హనుమకొండ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గంజాయి కేసులో అరెస్టు అయిన వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారి సెల్ఫోన్ కాల్స్‌పై నిఘా పెట్టారు. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో గాలింపుతో పాటు గతంలో ఈ కేసుల్లో అరెస్టు అయిన వారి ద్వారా ఆరా తీస్తున్నారు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాత్రి సెంట్రీ డ్యూటితో పాటు విధుల్లో ఉన్న పోలీసులను విచారిస్తున్నారు. పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపడుతున్నారు.

మామూనూరు పీఎస్ నుంచి ఇద్దరు గంజాయి దొంగలు గత నెలలో పరార్ అయిన విషయం తెలిసిందే. ఈ స్టేషన్‌లో విధుల నిర్లక్ష్యంతో ఇద్దరు సిబ్బందిపై సస్పెన్షన్ వేటుపడింది. ఇది జరిగి నెల రోజులు కాకముందే మళ్లీ హనుమకొండ పీఎస్ నుంచి మరో ముగ్గురు గంజాయి నిందితులు స్టేషన్ నుంచి తప్పించుకుపోవడం చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారులు ఈ విషయం సీరియస్‌గా తీసుకున్నారు.

## 8 మంది కాంగ్రెస్ నాయకులు సస్పెండ్...

సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండలంలో వర్గపోరు గుప్పుమంది. అధికార పార్టీ కాంగ్రెస్‌లో ఉండి పార్టీ తరుపున పోటీచేస్తున్న బీరోలు, కాకరవాయి గ్రామాల్లో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, 8మంది కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అందుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ పేరుతో సోమవారం ఓ ప్రకటన ద్వారా అందిన సమాచారం ప్రకారం..

తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు గ్రామంలో మిరియాల విక్రమ్ రెడ్డి, గుండ రఘురాం రెడ్డి, బత్తిని సీతారాముల, పానుగంటి పుల్లారెడ్డితోపాటు, కాకరవాయిలో గూడూరు ఉపేందర్, గూడూరు ఉమామహేశ్వరరావు, గుండాల ఎల్లయ్య, సూరిగి రాములు అనే వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, పార్టీ క్రమ శిక్షణలో భాగంగా.. వాళ్ళను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆదేశాలు ఇచ్చినట్లు ఓ ప్రకటన రిలీజ్ చేశారు. ఎన్నికల వేళా అధికార పార్టీలో సస్పెండ్ అంశం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## అభ్యర్థి రిలాక్స్.. మద్దతుదారుల్లో మొదలైన టెన్షన్!

ఆ నాయకులకు గ్రామాల్లో ఆధిపత్యం రాజకీయం నేర్పాలన్న తమ వాళ్లే సర్పంచులు ఉంటే సరిపోతుందని.. అందులో సంగం బండ, మంతన్ గౌడ్, అనుగొండ, గ్రామ పంచాయతీలో నాయకులకు సర్పంచిని గెలిపించుకునే దానిలో మూడు పార్టీల వారికి సవాల్ గా మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అందులో స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉండడం జాతీయ పార్టీ నాయకురాలు ఎంపీ, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు మాజీ ఎమ్మెల్యే వీరిద్దరూ అనధికారిక ఒప్పందంతో అలయన్స్ గా మద్దతు ఇచ్చుకుంటున్నారు. ఆధిపత్య పోరులో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎవరు ఆధిపత్యం కొనసాగుతుందో వేచి చూడాల్సిందే.

## సుచితది గుండెపోటు కాదు.. ఆత్మహత్యనే

**మొదటి పేజీ తరువాయి**

అందరికీ తన భార్య గుండెపోటుతోనే చనిపోయిందని నమ్మించాడు. అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలో సుచిత మెడ చుట్టూ మరకలు, ఇతర ఘాట్లు కనిపించడంతో వారి బంధువులకు అనుమానం రాగా వెంటనే పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రిపోర్టులో తేలినట్లు వైద్యులు వెల్లడించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతామని సీఐ సుమన్ దిశతో మాట్లాడుతూ వివరించారు. కాగా వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## 'భయం అవుతుంది అమ్మా'.. కొడుకు పై ప్రమాదకర ప్రయోగం చేసిన తల్లి.. చివరికి!?

**మొదటి పేజీ తరువాయి**

వ్యూస్ కోసం కొడుకు పైనే ప్రమాదకర ప్రయోగం చేసిందో తల్లి. రష్యాలోని సరటోవ్ అన్నా సపరీనా(36) పేరెంటింగ్ బ్లాగ్ నడుపుతోంది. ఇటీవల తన కొడుకును ఓ ప్లాస్టిక్ బ్యాగులో ఉంచి, దానిలో నుంచి గాలిని బయటికి పంపింది. దీంతో కొన్ని సెకన్లకే పిల్లాడు విలవిల్లాడాడు. అందులో ఉండలేక 'అమ్మా' అంటూ కేకలు పెట్టాడు.

భయం అవుతుంది అమ్మా అంటూ ఆ బాలుడు వేడుకున్నాడు. ఈ వీడియో కాస్త నెట్టింట వైరల్ కావడంతో నెటిజన్లు ఆమె పై విమర్శలు గుప్పిస్తున్నారు. బిడ్డకు ఎలాంటి ప్రమాదం జరిగినా ఎవరు బాధ్యత వహిస్తారు?, ఇలాంటి ప్రమాదకరమైన ప్రయోగాలు చేసి ఇతరులను కూడా ప్రోత్సహిస్తున్నందుకు ఆమెపై చర్యలు తీసుకోవాలి" అంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యూస్ కోసం ఇలా చేస్తారా, అసలు ఈమె తల్లేనా అంటూ నెటిజన్లు మండిపడుతున్నారు.

## ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు.. క్యాట్ తీర్పు స్టే

ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టు లో చుక్కెదురైంది. కేడర్ కేటాయింపుపై గతంలో క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ స్టే విధించింది. ఈ పరిణామంతో ఆమ్రపాలికి తాత్కాలికంగా చుక్కెదురైంది. గత ఏడాది అక్టోబర్‌లో కేంద్రంలోని డీవోపీటీ ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమ్రపాలి డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేయగా.. క్యాట్ ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. క్యాట్ ఆదేశాల మేరకు.. ఐఏఎస్ అధికారి హరికిరణ్‌తో స్వాపింగ్ (మార్పిడి) పద్ధతి ద్వారా ఆమ్రపాలిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడం జరిగింది.

అయితే.. క్యాట్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డీఓపీటీ తెలంగాణ హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లింది. ఐఏఎస్ కేటాయింపు నిబంధనల ప్రకారం.. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీఓపీటీ ప్రధానంగా వాదించింది. ఐఏఎస్ హరికిరణ్ రిజర్వ్ కేటగిరీకి చెందిన అధికారి కాబట్టి.. ఓపెన్ కేటగిరీకి చెందిన ఆమ్రపాలికి ఆయనతో స్వాపింగ్ చేయడం నిబంధనలకు విరుద్ధమని డీవోపీటీ హైకోర్టు దృష్టికి తీసుకువచ్చింది. డీవోపీటీ అప్పీల్‌ను పరిశీలించిన హైకోర్టు.. క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు 6 వారాలకు వాయిదా వేసింది. అప్పటివరకు క్యాట్ ఉత్తర్వులు అమలులో ఉండవని, వాటిపై స్టే కొనసాగుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా కౌంటర్ దాఖలు చేయాలని ఐఏఎస్ ఆమ్రపాలి తరఫు న్యాయవాదికి కూడా హైకోర్టు ఆదేశించింది. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఏఎస్ ఆమ్రపాలిని హెచ్ఎండీ జాయింట్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించారు. అయితే డీవోపీటీ ఆదేశాల మేరకు ఏపీ కేడర్‌కు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ టూరిజం అథారిటీ సీఈవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆ తర్వాత క్యాట్‌లో అప్పీలు చేయగా.. తెలంగాణకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా.. క్యాట్ ఉత్తర్వులపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది.

## జీహెచ్ఎంసీలో వార్డుల సంఖ్య 300కి పెంపు




తెలుగు గళం, హైదరాబాద్, 08 డిసెంబర్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో వార్డుల సంఖ్యను 150 నుంచి 300 పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీలో ఇటీవల 27 మున్సిపాలిటీలను విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వార్డుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఇంటి పేరు మార్చుకోవడంపై సమంత షాకింగ్ నిర్ణయం ?

టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత ఇటీవల కాలంలోనే రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. అక్కినేని నాగచైతన్యకు విడాకులు ఇచ్చిన నాలుగు సంవత్సరాల తర్వాత, సమంత మరో పెళ్లి చేసుకుంది. ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోర్ ను వివాహం చేసుకొని అందరికీ షాక్ ఇచ్చింది సమంత. పెళ్లి తర్వాత హనీమూన్ ట్రిప్ లేకుండానే, సినిమాపై ఫోకస్ కూడా పెట్టేసింది. షూటింగ్ కు కూడా రెగ్యులర్ గా వెళుతోంది సామ్. అయితే అలాంటి సమంత తాజాగా షాకింగ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అక్కినేని నాగచైతన్యను పెళ్లి చేసుకున్న తర్వాత తన ఇంటి పేరును అక్కినేని సమంతగా మార్చుకుంది. ఎప్పుడైతే చైతూతో విడాకులు అయ్యాయో, ఆ క్షణం నుంచి తన పేరును సమంత రూత్ ప్రభుగా మార్చేసుకుంది. ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది సమంత. అయితే రాజ్ నిడమోరును పెళ్లి చేసుకున్న తర్వాత ఆమె ఇంటిపేరు మారుతుందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. కానీ అందరికీ షాక్ ఇచ్చేలా సమంత సంచలన నిర్ణయం తీసుకున్నారట. తన ఇంటిపేరు మార్చేది లేదని, సమంత అనే బ్రాండ్ తోనే ముందుకు వెళ్తానని ఆమె నిర్ణయం తీసుకున్నట్లు టాలీవుడ్ సర్కిల్స్ లో వార్తలు వస్తున్నాయి. దీనికి తన భర్త రాజ్ నిడిమోర్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.

## సంక్షోభం వేళ ఇండిగో కీలక ప్రకటన




సంక్షోభం వేళ ఇండిగో ఎయిర్ లైన్స్ కీలక ప్రకటన చేసింది. ఈ నెల 3వ తేదీ నుండి 15వ తేదీ మధ్య రద్దు చేయబడిన విమానాల టికెట్ ఛార్జీలు రీఫండ్ ప్రాసెస్ జరుగుతోందని పేర్కొంది. డిసెంబర్ 15 వరకు చెల్లుబాటు అయ్యే బుక్సింగ్స్ లో మార్పు, రద్దు అభ్యర్థనలపై మినహాయింపు అందిస్తున్నామని ప్రకటించింది. ప్రయాణికులకు అంతరాయం కలిగినందుకు తీవ్రంగా చింతిస్తున్నామని, వీలైనంత త్వరగా కార్యకలాపాలను పునరుద్ధరించడానికి ఇండిగో సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని పేర్కొంది.

టికెట్ రద్దు చేసిన వివరాలను లింక్ లో నమోదు చేయాలని ఒకటి రెండు ట్రాన్సాక్షన్స్ లో మీ ఖాతాలో డబ్బులు వేస్తామని పేర్కొంది. తమకు మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యదావాలు తెలిపింది. ఇదిలా ఉంటే ఇండిగో విమానాలు రద్దు అవ్వడం, ఆలస్యం అవ్వడంతో చాలా మంది కస్టమర్లు తమ టికెట్లను క్యాన్సిల్ చేసుకున్నారు. వేల రూపాయలు పెట్టి టికెట్లను కొనుగోలు చేయగా రిఫండ్ అవుతుందో లేదో అని ఆందోళన చెందారు. తాజాగా ఇండిగో చేసిన ప్రకటనతో ఊపిరి పీల్చుకున్నారు.

## హైకోర్టును ఆశ్రయించిన జూనియర్ ఎన్టీఆర్

ప్రముఖ తెలుగు నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టు ను ఆశ్రయించారు. వ్యక్తిత్వ హక్కులను రక్షించుకోవడంలో భాగంగా పిటిషన్ దాఖలు చేశారు. తన అనుమతి లేకుండా ఫొటో, పేరు వాడుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో ఈకామర్స్, సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు హెచ్చరించింది. తదుపరి విచారణ డిసెంబర్ 22కు వాయిదా వేసింది. కాగా, టాలీవుడ్ సీనియర్ హీరోలైన మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున కూడా హైకోర్టులను ఆశ్రయించిన విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా పేరు, ఫొటో, వీడియోలు ఉపయోగించడం, ట్రోల్ చేయడం లాంటివి చేయకూడదని ఆదేశాలు తెచ్చుకున్నారు. ఇప్పుడు వీళ్ల బాటలోనే జూ.ఎన్టీఆర్ కూడా వెళ్లినట్లు తెలుస్తోంది. ఇకపై వాణిజ్య అవసరాల కోసం అనుమతి లేకుండా ఎన్టీఆర్ పేరు లేదా ఫొటోని ఉపయోగిస్తే తప్పవని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు.

## తెలంగాణ కేటాయించిన 'కంపా' నిధుల వివరాలేంటి..?



సాగునీరు, విద్యుత్ సహా వివిధ రకాల ప్రాజెక్టుల కోసం తీసుకునే అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ఇచ్చే భూముల్లో అడవుల పునరుద్ధరణ, ప్రత్యామ్నాయ అటవీకరణ కోసం కాంపెన్సేటరీ అఫారేస్టేషన్ మేనేజ్మెంట్ ప్లానింగ్ అథారిటీ (కంపా) నిధులను తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు ఎన్ని కేటాయించారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అడవుల పునరుద్ధరణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

ఇప్పటివరకు రూ. 3,852 కోట్ల కేటాయింపు..

కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు కేటాయించే అటవీకరణ నిర్వహణ, ప్రణాళిక అథారిటీ ( కంపా) నిధుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు మొత్తం రూ. 3,852.61 కోట్లు అందించినట్లు కేంద్ర అటవీ శాఖ సహాయ మంత్రి తెలిపారు. క్షీణించిన అడవుల పునరుద్ధరణ, వన్యప్రాణుల ఆవాసాల మెరుగుదల, జీవవైవిధ్యాన్ని కాపాడే కార్యకలాపాలకు వీటిని కేటాయించాలనేది లక్ష్యం.

సీఏఎఫ్ చట్టం ద్వారా..

పరిహార అటవీకరణ నిధి ( సిఏఎఫ్) చట్టం-2016 ద్వారా రాష్ట్ర నిధుల వినియోగం కోసం వార్షిక కార్యకలాపాల ప్రణాళిక(ఏపి ఓఎస్) రూపొందించినట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. 2018 లో జత చేసిన నిబంధనల ప్రకారం కంపా నిధుల నుంచి రాష్ట్ర అటవీ శాఖకు పరిహార ఫండ్ కచ్చితంగా లభిస్తుందని వివరించారు.

## రేవంత్ రెడ్డికి అప్పులు ఎలా తీర్చాలో అభివృద్ధి ఎలా చేయాలో చెప్పా కానీ: కేఏ పాల్

**మొదటి పేజీ తరువాయి**

ఏడెనిమిది సార్లు రేవంత్ రెడ్డిని కలిసి అప్పులు ఎలా తీర్చాలి, రాష్ట్రం ఎలా అభివృద్ధి చేయాలి అనేదానిపై అనేక సలహాలు ఇచ్చానని చెప్పారు. కానీ ఆయన వినకపోగా వాటికి వ్యతిరేకంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారన్నారు. కాబట్టి ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రేవంత్ ఆరు గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదన్నారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వలేదన్నారు. 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని అన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేదన్నారు. నిరుద్యోగులకు 4,500 ఇస్తామని ఇవ్వలేదన్నారు. అలా వందకు పైగా వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కూడా పడిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు, నన్ను కోసుకొని తిన్నండి అంటూ.. రెండు రోజులు సమ్మిట్‌కు 400 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమ్మిట్‌కు 200 దేశాల్లో ఒక్క ప్రెసిడెంట్ అయినా వస్తున్నారా? అని ప్రశ్నించారు. ఒక్క బిలియనీర్ అయిన వస్తున్నాడా? అని ప్రశ్నించారు.

## రూ.25 వేల కోట్లతో తెలంగాణలో గ్రీన్‌డేటా సెంటర్: కరణ్ అదానీ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ విజన్‌ను ఈ సమ్మిట్ ప్రతిబింబిస్తోందని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కుమారుడు, APSEZ ఎండీ కరణ్ గౌతమ్ అదానీ కొనియాడారు. ఇవాళ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగిస్తూ.. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని అన్నారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నామని వెల్లడించారు. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా అదానీ గ్రూప్ తెలంగాణలో డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నామని వెల్లడించారు.

హైదరాబాద్‌లో తయారయ్యే యూఏవీలను సైన్యానికి అందిస్తామని అన్నారు. ఇక్కడ తయారయ్యే యూఏవీలను ప్రపంచ మార్కెట్‌లోనూ విక్రయించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో రూ. 25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లాజిస్టిక్స్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోందని కరణ్ అదానీ అన్నారు. రూ. 4 వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నామని చెప్పారు. తెలంగాణలోని జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోందని తెలిపారు. రూ. 2 వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసిందన్నారు.

## అన్‌స్టాపబుల్ గా తెలంగాణ రైజింగ్ : సీఎం రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

ఆ తర్వాత అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకుని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, వారందరికీ ధన్యవాదాలని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు.

అపారమైన అవకాశాలు..

గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం అదృష్టంగా భావిస్తున్నామని, వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిరే?తలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, మంచి సానుకూల వాతావరణం ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని తెలిపారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9 శాతం జనాభా కలిగి ఉందని దేశ జీడీపీలో ఇక్కడి నుంచి దాదాపు 5 శాతం వాటాను అందిస్తున్నామన్నారు. 2047 నాటికి 10 శాతం వాటాను అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పారు.

త్రిముఖ వ్యూహం..

సమగ్ర తెలంగాణ అభివృద్ధి కోసం సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా 3 భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని సీఎం తెలిపారు. ఇందుకోసం అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE) పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ(PURE), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ(RARE) మోడల్స్ తీసుకొచ్చామన్నారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం ప్రస్తావించారు. గ్వాంగ్‌డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ప్రావిన్స్‌కైనా అతిపెద్దదని 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నట్టు చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామెంతో ప్రేరణ పొందామన్నారు. ఆ దేశాలతో పోటీ పడాలనుకుంటున్నామని, తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి, సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ మీ అందరినీ ఆహ్వానించామన్నారు. విజన్ కష్టంగా అనిపించినా సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని, మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా నమ్ముతున్నానని సీఎం పేర్కొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా 4 లైన్ల రోడ్లు: మంత్రి కోమటిరెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, కొత్త ఎయిర్పోర్టులు, డ్రైపోర్ట్ నుండి కోస్టల్ ఏరియా కనెక్టివిటీ, సౌత్ ఇండియా స్టేట్స్ కనెక్టివిటీ కారిడార్, గ్రీన్ ఫీల్డ్ హైవేలు లాంటి ప్రణాళికతో వెళ్తున్నాం.

మా విజన్ ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు రాబోతున్నాయి.. మంచి రోడ్లు ఉంటే.. గ్రామీణ తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలు వస్తాయి. యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి, భారత్ ఫ్యూచర్ సిటీ నుండి బెంగళూరు, చెన్నై గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బుల్లెట్ ట్రైన్ కారిడార్లు రాబోతున్నాయి. ఇది రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ చేంజర్‌గా నిలవబోతున్నాయి. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్ చేయడమే మా లక్ష్యమని ప్రకటించారు.

తెలంగాణలో ప్రతిపక్షం లేదు. తమ కుటుంబంలో ఒక్కొక్కరు పదివేల కోట్లు తిన్నారని కవిత ఆరోపిస్తోంది.. కేసీఆర్ కేబినెట్ మంత్రులపై కవిత చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో మరో మర్డర్.. యువతిని అత్యంత కిరాతకంగా..


హైదరాబాద్ లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ముషీరాబాద్ బాపూజీ నగర్ బస్తీలో పవిత్ర(17) అనే యువతిని సొంత మేన బావ కత్తితో కిరాతకంగా పొడిచి చంపాడు. పవిత్ర తల్లిదండ్రులు పెళ్లికి నిరాకరించడంతో ఈ దారుణానికి ఒడిగట్టాడని స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన స్పాట్‌కు వచ్చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఉదయమే మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. ఉదయం స్కూటీపై వెళుతున్న వెంకటరత్నం అనే రియల్టర్‌ను వెంబడించి.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే సిటీలో మరో మర్డర్ జరుగడం కలకలం రేపుతోంది.

# తెలంగాణ ఉద్యమ యోధుడు-ముహమ్మద్ బషీర్

## (ఉద్యమ స్ఫూర్తిని నిలుపుకున్న ధైర్యవంతుడి కథ-తెలుగు గళం ప్రత్యేక ఫీచర్)



తెలంగాణ ప్రజల స్వాభిమాన పోరాటంలో ఎన్నో పేర్లు చిరస్థాయిగా నిలిచాయి.వారిలో ఒకరు-జనగామ జిల్లా,జఫర్గఢ్ మండలం,తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ యువసేనాని ముహమ్మద్ బషీర్.చిన్ననాటి నుంచే సామాజిక సమస్యలపై చింత,అన్యాయం ఎదురైతే గోడెత్తి ప్రశ్నించే ధైర్యం,ప్రజల కోసం నిలబడాలనే నిబద్ధత ఆయనను ఉద్యమ యోధుడిగా తీర్చిదిద్దాయి.



కిరోసిన్ పోసుకుని నిరసన తెలుపుతున్న యువకుడు

### ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టిన నిరసన

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న కాలంలో బషీర్ ధైర్యం చుట్టుపక్కల ప్రాంతాల్లో చర్చనీయాంశమైంది.ఒక కీలక నిరసన సందర్భంగా ఆయన తన ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మాహుతికి సిద్ధపడిన సంఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది.తెలంగాణ కోసం ప్రాణాలైనా అర్పించేందుకు వెనుకాడనన్న ఆయన శపథం,ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

### సేవా కుటుంబం వారసత్వం

సేవాభావం,ధైర్యం,న్యాయబద్ధత-ఈ మూడు విలువలు బషీర్ కుటుంబ సంప్రదాయంగా సాగిన లక్షణాలు.ఆయన తాత జమాల్-ముత్తాత ఖాసిం లు నిజాం పాలన కాలంలోనే గ్రామాభివృద్ధి,శాంతి పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషించారు.ముత్తాత ఖాసిం ను ఆనాటి నిజాం సైనికులు పట్టుకుని కిరాతకంగా కాల్చి చంపారు.ఆ కుటుంబ వారసత్వమే బషీర్ వ్యక్తిత్వానికి బలం అయింది.

### శ్రీకాంతాచారి అమరత్వం- బషీర్ సంకల్పానికి కొత్త దారి

2009లో ఇంజినీరింగ్ విద్యార్థి శ్రీకాంతాచారి ఆత్మాహుతి తెలంగాణ ఉద్యమానికి మలుపు తీసుకొచ్చిన కీలక ఘటన.ఈ సంఘటన బషీర్ హృదయంలో ఆవేదన మాత్రమే కాదు,ఉద్యమం పట్ల మరింత నిబద్ధతను నింపింది."తెలంగాణ కోసం యౌవనం తమ ప్రాణాలు అర్పిస్తుంటే నేను ఎందుకు వెనుకడగు వేయాలి?"అన్న ఆలోచనతో ఆయన ఉద్యమంలో సంపూర్ణంగా నిమగ్నమయ్యాడు.

### ఉద్యమ త్యాగాల ప్రభావం

తెలంగాణ ఉద్యమం కేవలం నిరసనల సమాహారం కాదు-అది వేలాది యువజీవితాల త్యాగంతో నిర్మితమైన పోరాటం.పోలీసుల కాల్పులు,నిర్బంధాలు,ఆత్మాహుతులతో నిండి ఉన్న ఆ పోరులోని ప్రతి సంఘటన బషీర్ మనసును కదిలించింది.ఇదే ఆయన ధైర్యానికి ఊతమిచ్చింది,ప్రజల మనసుల్లో నిలిచే యోధుడిగా తీర్చిదిద్దింది.

### జననం,కుటుంబం,విద్యాభ్యాసం,వ్యక్తిత్వ వికాసం

బషీర్ 11-02-1989 సంవత్సరంలో ముహమ్మద్ ఖాసిం-యాకుబ్బీలకు పుట్టిన మొదటి వారసుడు.ఆయనకు ఒక అక్క మెహరున్నిసా,తమ్ముళ్ళు రషీద్, షరీఫ్,అజీజ్ లు ఉన్నారు.అక్క మెహరున్నిసా ఒక ట్రాక్టర్ ప్రమాదంలో 2006 సంవత్సరంలో మరణించింది.తమ్మడపల్లి జి గ్రామంలోని జెడ్పీ హై స్కూల్‌లో 10వ తరగతి పూర్తి చేసి,హన్మకొండలోని అరుణోదయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు.డిగ్రీ మాస్టర్జీ కళాశాలలో,అనంతరం ఎంబిఏ హైదరాబాద్ లోని హయత్ నగర్ బిజినెస్ స్కూల్ లో పూర్తి చేశారు.చిన్న వయసులో పట్టిన పోలియో కారణంగా ఒక కాలు బలహీనమైనప్పటికీ,బషీర్ చదువులోనూ,ఉద్యమ పోరాటాల్లోనూ అపార పట్టుదలతో ముందుకు సాగాడు.విద్యార్థి దశ నుంచే పలు సంఘాల కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాడు.





### ఉద్యమం తర్వాత గుర్తింపు రాకపోయినా పోరాటం కొనసాగించిన వ్యక్తి

రాష్ట్రం ఏర్పడ్డాక కూడా బషీర్ సేవలకు సరైన గుర్తింపు రాలేదు.ఉద్యమకాల మిత్రపక్షం బిఆర్ఎస్ గానీ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గానీ ఆయనకు ఉద్యోగం లేదా ప్రోత్సాహం ఇవ్వలేదు.అయినా నిరుత్సాహపడకుండా కొన్నేళ్లు నెట్‌సెంటర్ నిర్వహించి,తరువాత కుటుంబ భూముల్లో వ్యవసాయాన్ని చేపట్టి ఆదర్శ రైతుగా నిలుస్తున్నాడు.

### వ్యక్తిగత జీవితం

మహబూబ్‌నగర్ జిల్లా,చిన్నచింతకుంట మండలం,వడ్డేమాన్ గ్రామానికి చెందిన బషీరాతో బషీర్ వివాహం జరిగింది.దంపతులకు ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబం ఆయనకు నిజమైన బలం,ధైర్యానికి మూలాధారం.

### రాజకీయ ప్రస్థానం-గ్రామాభివృద్ధికి అంకిత సంకల్పం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బషీర్ బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలతో ఆకర్షితుడయ్యాడు.వారి పట్ల నిబద్ధత,గ్రామాభివృద్ధి పట్ల చూపిన కట్టుబాటు గుర్తించిన పార్టీ అధిష్టానం,జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఆయన భార్య బషీరాకు అవకాశం కల్పించింది.

### "గ్రామానికి సేవ చేయడం నా లక్ష్యం"-ముహమ్మద్ బషీర్

"గ్రామాభివృద్ధే మా మొదటి కర్తవ్యం.ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని మా తల్లిదండ్రుల ఆశీర్వాదంలా భావిస్తున్నాం.మీ ఓటుతో మాకు ఆశీర్వాదం తెలుపండి-గ్రామం అభివృద్ధి చెందేలా ప్రతి పని చేస్తాం"అని బషీర్ వినయంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నకిలీ బంగారం అమ్ముతున్న, ముఠా ను అరెస్టు చేసిన సూర్యాపేట రూరల్ పోలీసులు.

**- నలుగురు నిందితుల అరెస్ట్.**
**- 12 లక్షల రూపాయల నగదు స్వాధీనం.**
**- 5 నకిలీ బిస్కెట్లు స్వాధీనం.**



తెలుగు గళం,సూర్యాపేట డిసెంబర్ 8 : సూర్యాపేట, జిల్లా పోలీస్ కార్యాలయం నందు విలేకరుల, సమావేశం నిర్వహించి కేసు వివరాలు అరెస్టు వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా, ఎ.స్పీ నరసింహ ఐపిఎస్. తక్కువ ధరకు బంగారం వస్తుందంటే, ఎవరూ నమ్మవద్దు తక్కువ దొరకు బంగారం రాదు అని, గుర్తుంచుకోవాలి. ఎవరైనా తక్కువ ధరకు బంగారం ఇస్తానంటే అది నకిలీ, బంగారం అని గుర్తించండి పోలీస్, వారికి సమాచారం అందించండి అని ప్రజలను ఎ.స్పీ విజ్ఞప్తి చేశారు. ఎ.స్పీ గకేసు వివరాలు వెల్లడిస్తూ ఈనెల ఆరవ తేదీ హనుమకొండ, కు చెందిన సూర్యనేని వెంకటేశ్వర రావు, అనే వ్యక్తి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు నకిలీ బంగారంకు సంబంధించి మోసపోయినట్లు, మొదటి నిందితుడు నాగేశ్వరరావు, నాలుగోవ నిందితుడు నరేష్, ఏడవ నిందితుడు అదినారాయణ, మూడవ నిందితుడు శ్రీనివాసరావు మరి కొంతమంది కలిసి నకిలీ బంగారం అంటగట్టి, 12 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు, ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దీనిపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్, నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ఈరోజు సూర్యాపేట, రూరల్ పోలీసులు బాలెంల గ్రామ శివారు ఖమ్మం జాతీయరహదారి పై ఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, కొంతమంది వ్యక్తులు కారులో, చుట్టుప్రక్కల ప్రాంతంలో అనుమానాస్పదంగా కనబడగా పోలీసు వారు గుర్తించి వారిని పట్టుబడి చేసే, సమయంలో కారులో ఉన్న వ్యక్తులు పారిపోయారు, అక్కడ ఉన్న నలుగురు వ్యక్తులను, పట్టుబడి చేయడం జరిగింది. వీరిని విచారించగా సూర్యాపేట, జిల్లా హుజూర్నగర్ కు చెందిన ఇర్రి నరేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా, పల్నాడు జిల్లాకు చెందిన మేడి ఆదినారాయణ, యోగి రెడ్డి, పిట్ట నాగిరెడ్డిగా తెలపడం జరిగింది. కేసు వివరాల్లోకి వెళితే, గత నెల 25వ తేదీన ఇర్రి నరేష్, కు సుధాకర్, అనే వ్యక్తి ఫోన్ చేసి తనకు తెలిసిన నాగేశ్వరరావు, అనే వ్యక్తి వద్ద బంగారం ఉంది అట్టి బంగారం తక్కువ ధరకు అమ్ముతాడు, ఆ బంగారాన్ని మనం రూ.90 వేల అమ్మి పెడితే కమిషన్ ఇస్తాడు అని చెప్పగా, ఒప్పుకుని బంగారం చూడాలని నరేష్ తెలపగా, 27వ తేదీన సూర్యాపేట పట్టణంలో హైటెక్ బస్టాండ్, వద్ద ఇర్రీ నరేష్, సుధాకర్ లు కలవడం జరిగినది, సుధాకర్ వెంట మరి కొంత మంది శ్రీనివాసరావు, చంద్ర ఆదినారాయణ వచ్చారు. వీరు అందరూ కలిసి బాలెంల గ్రామ శివారులో అరుణ, టిఫిన్ సెంటర్ వెనుక ఇంట్లో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు,రాజారం అనే మొదటి నిందితుడి ఇంటికి వెళ్లినారు. అప్పుడు ఇంట్లో నాగేశ్వరరావు, మరియు అతని తమ్ముడు బాల, ఇద్దరు ఉన్నారు వారి వద్ద ఉన్న నకిలీ బంగారం బిల్లలు చూయించి ఇవి ఒక్కొక్కటి 20 గ్రాములు ఉన్నవి వీటిని అమ్మి పెడితే 10% కమిషన్ ఇస్తామని నరేష్, కు తెలపగా సులభంగా డబ్బులు వస్తాయని ఉద్దేశంతో నరేష్, బంగారం అమ్ముటకు ఒప్పుకుని కన్నయ్య, అనే ఆటో డ్రైవర్ ను వారికి పరిచయం చేసి బంగారం తక్కువకు ధరకు ఉందని దానికి బిల్లులు ఉండవు అని తెలిపినారు. నరేష్, కు ఇది నకిలీ బంగారం అని తెలిసినప్పటికీ కన్నయ్యకు, అసలు బంగారం అని తెలిపి 90 వేలకు అమ్మితే మనకు 10 శాతం కమిషన్ వస్తుందని తెలిపినాడు. కన్నయ్య, అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో ప్రయాణిస్తున్న, హనుమకొండకు చెందిన వెంకటేశ్వరరావు,మరియు లీలా అనే వారికి తక్కువ ధరకు అనగా తులం 90 వేల రూపాయలకు వస్తుందని చెప్పగా నమ్మిన వెంకటేశ్వరరావు, బంగారం తీసుకోవడానికి ఒప్పుకుంటాడు. ఈనెల 6వ తేదీన మూడు గంటల సమయంలో వెంకటేశ్వరరావు, లీలా,ను తీసుకొని మూడు గంటల సమయంలో సెవెన్, హెూటల్ వద్దకు రాగా అక్కడ ఉన్న సుధాకర్, ఆదినారాయణ, శ్రీనివాసరావు, యోగా రెడ్డి, నాగిరెడ్డి, చంద్ర లు వెంకటేశ్వరరావు వద్ద ఉన్న ఐదు లక్షలు, మామిడి లీల వద్ద ఉన్న ఏడు లక్షల రూపాయలు మొత్తం 12 లక్షల రూపాయలు, చూసి వారిని బాలెంల, గ్రామంలో గల నాగేశ్వరరావు, ఇంటికి తీసుకువెళ్ళడం జరిగినది. 10 బంగారం బిళ్ళలు కొనడానికి అంగీకరించి వారి వద్ద ఉన్న డబ్బు 12 లక్షల రూపాయలు తీసుకొని వారికి ఐదు బిల్లలు ఇవ్వడం జరిగింది. మిగతా డబ్బు చెల్లించిన తర్వాత ఐదు బిళ్ళలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసు వారు తనిఖీలు నిర్వహిస్తారు, దొరికిపోతామని ఉద్దేశంతో డబ్బును ఇర్రి నరేష్,వద్ద ఉంచాలని నాగేశ్వరరావు చెప్పినాడు. ఈరోజు అనగా 8వ తేదీన, నాగేశ్వరరావు, నరేష్,కు ఫోన్ చేసి డబ్బులు తీసుకొని బాలెంల పై ఓవర్ బ్రిడ్జి వద్దకు రమ్మని చెప్పడం జరిగింది, వెంకటేశ్వర రావు, వాళ్ళు మిగిలిన డబ్బు తీసుకువస్తే మిగిలిన 5, బిల్లలు ఇస్తాము డబ్బు తీసుకొని రమ్మని చెప్పగా నరేష్,కన్నయ్యకు, అదే విషయం చెప్పగా కన్నయ్య, వెంకటేశ్వరరావు, రవి కారులో బాలెంల పై ఓవర్ బ్రిడ్జ వద్దకు వచ్చినారు. దీనిపై సమాచారం తెలుసుకున్న పోలీస్ వారు వారిని పట్టుబడి చేయడం జరిగింది. నకిలీ బంగారము, కేసు ఛేదించిన కేసులో బాగా పని చేసిన జీ.రాజశేఖర్, సూర్యాపేట రూరల్ సీ.ఐ, ఎన్.బాలు నాయక్, సూర్యపేట్ రూరల్ ఎస్.ఐ, సూర్యపేట రూరల్ పీస్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ కె.సుధర్శన్, కానిస్టేబుల్స్ జీ.చైతన్య, పి.ఉమామహేశ్వర్, హెూమ్ గార్డ్ సాయి శంకర్ లను ఎ.స్పీ అభినందించారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో అల్వాల రాజామహేందర్ రెడ్డి ముమ్మర ప్రచారం




తెలుగు గళం,వనపర్తి, 08 డిసెంబర్ :పెద్దమందడి మండలంలో అల్వాల గ్రామంలో ఈ నేల11న నిర్వహించే స్థానిక ఎన్నికల్లో భాగంగా అల్వాల గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ బలపరిచిన యం.రాజా మహేందర్ రెడ్డి ప్రచారం రోజురోజుకు గ్రామంలో దూకుడు పెంచింది.అల్వాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈనెల11న జరిగే మొదటి విడతల్లో ఎన్నికల్లో భారీ మెజారిటీతో ప్రజలు బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ యం. రాజామహేందర్ రెడ్డిని గెలిపించడానికి కంకణం కట్టుకొని పనిచేస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు వెల్లడించారు. త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అల్వాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎం.రాజా మహేందర్ రెడ్డి గుర్తు ఉంగరం మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించుకొని భారీ మెజార్టీతో గెలిపించాలి అని వారు కోరారు.రైతుల సమస్య,పైన మహిళల సమస్యల పైనా యువతి,యువకుల,సంక్షేమం,కోసం గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేస్తానని యం.రాజా మహేందర్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు యువకులు రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేణుకా చౌదరిపై భాజపా ఎంపీల ప్రివిలేజ్ నోటీసు!



తెలుగు గళం ,ఢిల్లీ , 08 డిసెంబర్ :కాంగ్రెస్ నాయకురాలు, ఎంపీ రేణుకా చౌదరి ఇటీవల పార్లమెంటు సముదాయంలోకి ఓ శునకాన్ని తీసుకొచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఘటనపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికార పార్టీ ఎంపీలు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఆ ఎంపీలు ఇచ్చిన నోటీసును పరిశీలించాలని రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. రేణుకా వ్యవహారంపై ప్రివిలేజ్ కమిటీ విచారణ జరిపి ఛైర్మన్‌కి సిఫారసు చేయనుంది. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజు ఓ శునకాన్ని తన కారులో తీసుకొచ్చిన రేణుకా చౌదరి.. ఆ సమయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే.

## నర్సింగరావుపల్లి గ్రామంలో ఏకగ్రీవ ఎన్నికలు



తెలుగు గళం ధర్మసాగర్ న్యూస్, 08 డిసెంబర్ :ధర్మసాగర్ మండలం నర్సింగరావుపల్లి గ్రామంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తమ కొత్త నాయకులను ఎంపిక చేసుకున్నారు. గ్రామ సర్పంచిగా యాద శోభరాణి-కుమారస్వామి దంపతులను, ఉప సర్పంచ్‌గా బండారి రమేష్ ను ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇదే క్రమంలో గువ్వాడి ఉమారాణి, శేషాల సంధ్య, శేషాల రాజకుమార్, కొండోజు వెంకటేశ్వర్లు, చిర్ర మమత, మండల స్వప్న, గుండవరం రవీందర్రావు లని వార్డు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. నర్సింగరావుపల్లి గ్రామం మండలంలో ఆదర్శ గ్రామంగానిలిచిపోతుంది. గ్రామ ప్రజల సమగ్ర సాయంతో ప్రజాప్రతినిధుల ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయని గ్రామ ప్రజలు తెలిపారు.

## సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

- ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండాతోనే సాధ్యం
- గ్రామాలలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ**



తెలుగు గళం స్టేషన్ ఘనపూర్ , 08 డిసెంబర్ :08-12-2025 సోమవారం రోజున శ్రీమన్నారాయణ పురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ 2004 నాటి కేంద్ర ప్రభుత్వ హాయంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం , సమాచార హక్కు చట్టం 2005 తేవడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైంది అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలకే పరిమితం అవుతున్నాయి తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు . కార్మికులు, రైతులు, విద్యార్థి, యువజన, గిరిజన మహిళ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం పార్టీ ఒకటేనని స్పష్టం చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండ విధానము మాత్రమే సరియైన మార్గమని అందుకోసం శ్రీమన్నారాయణ పురం సిపిఎం సర్పంచ్ , అభ్యర్థి గంగాపురం మహేందర్ మూడో వార్డు సభ్యుడు కుమ్మరి కుంట్ల దాసు ఐదో వార్డు సభ్యురాలు కోదాడి రజిత 8వ వార్డు సభ్యురాలు చింత సాలమ్మ గారాలను గెలిపించి గ్రామా అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి అబ్బాస్ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య రాపర్తి రాజు బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ పల్లెర్ల లలిత పందిర్ల కళ్యాణి మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు నామాల యాదగిరి పొదల లవ కుమార్ వంగాల ఎల్లేష్ జిల్ల పెల్లి శ్రీనివాస్ మేకల యాదగిరి పూస నరసింహులు గోపగోని వెంకటేశ్వర్లు తూడి ఐలయ్య మామిడాల సిద్ధులు తూడి భాస్కర్ తిపార పు రామచంద్రం ఎడ్ల చంద్రమౌళి కోదాడి మల్లేష్ చింత కిష్టయ్య ఉడుత అనిల్ గౌల్లూరి చంద్రయ్య తూడి రేణుక పచ్చడాల రాజమణి ఎడ్ల యాదలక్ష్మి తిపారపు భవాని తదితరులు పాల్గొన్నారు

## రామ సురేందర్ నగర్ లో ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం



- తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ నగర్ ప్రజల డిమాండ్

తెలుగు గళం న్యూస్ వరంగల్ , 08 డిసెంబర్ :ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్‌లోని జక్కలొద్దీ రామ సురేందర్ నగర్ గుడిసెలకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 108/2/1 గల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆ భూమికి అక్రమంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తుండటాన్ని గుర్తించిన రామ సురేందర్ నగర్ ప్రజలు వెంటనే అక్కడికి చేరుకుని పనులను నిలిపివేయాలని కబ్జాదారులను హెచ్చరించారు.ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించడం చట్టవిరుద్ధమని,వెంటనే ఫెన్సింగ్ తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ..ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ వెంటనే ఘటన స్థలానికి వచ్చి సర్వే నిర్వహించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాల బారిన పడకుండా తమ న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని రామ సురేందర్ నగర్ ప్రజలు స్పష్టం చేశారు.

## ధిక్కరణ, ప్రతిఘటన మన నినాదం పోరాటాల తీవ్రతను పెంచాలి

**మహాసభల్లో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన సీఐటీయూ అఖిలభారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ - మెదక్**



తెలుగు గళం మెదక్ , 08 డిసెంబర్ :మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల తీవ్రతను పెంచాలని సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మహాసభ ప్రతినిధులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సోమవారం మెదక్ పట్టణంలో రెండో జరుగుతున్న సీఐటీయూ ఐదో రాష్ట్ర మహాసభలకు చుక్క రాములు, ఎస్వీ రమ, భూపాల్, జె మల్లిఖార్జున్ అధ్యక్ష, వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా తపన్ సేన్ ప్రారంభ ఉపాన్యాసం చేశారు.మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు ప్రతి సమస్యలపై చేసిన తీర్మానాల సందేశాన్ని కార్మికుడికి చేరేలా తగిన ప్లాన్ చేయాలని సూచించారు. కార్మికులు సృష్టించిన సంపద, ఖనిజాలను కారు చౌకగా కార్పొరేట్లు ప్రభుత్వంలోని వారి ఏజెంట్ల ద్వారా దోచుకుంటున్నారని తెలిపారు. వారికి వ్యతిరేకంగా దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేయటమే లక్ష్యంగా దిక్కరణ, ప్రతిఘటన అనే నినాదంతో సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం పెరిగిందని చెప్పారు. 'దేశాన్ని రక్షించుకుందాం-ప్రజలని 'రక్షించుకుందాం' అనే స్ఫూర్తితో తమ మహాసభల్లో తీర్మానాలు చేయాలని సూచించారు. 76ఏండ్ల స్వాతంత్ర భారతంలో సాధించుకున్న హక్కులను పాలకులు కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు తగినట్టుగా డాన్స్ చేస్తున్నదని ఎద్దేవా చేశారు. పాలకులు విదేశీ ప్రయోజనాలకోసమే నిర్ణయాలు చేస్తున్నారనీ, వారి స్వప్రయోజనాల కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. ఇందుకు మీడియాను, ఇతర ఏజెన్సీలను సమర్ధవంతంగా రకంగా వినియోగించుకుంటున్నదనీ, తద్వారా అబద్దాలను ప్రచారం చేస్తున్నదని తెలిపారు. ఒక చెప్పాలంటే నయాఫాసిస్టు ధోరణితో పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంతో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో మన ఆలోచన, ఆచరణ మరింత స్పష్టంగా ఉండాలని సూచించారు. జూలై 9న జరిగిన సమ్మెలో కార్మికులు, విద్యార్థులు, ఇతర వర్గాల ప్రజల స్పందన బాగా ఉందన్నారు. ఇప్పుడు అంతకంటే ఎక్కువ సమరశీలతను ప్రదర్శించాల్సిన పరిస్థితులు ఆసన్నమయ్యాయని చెప్పారు. మారుతున్న ప్రస్థితులను ఎదుర్కోవాలంటే.. ఖచ్చితమైన ప్రణాళిక అవసరమన్నారు. పోరాటాల్లో ఆర్థిక సరిపెట్టకుండా.. సాధారణ ప్రయోజనాలతోనే సర్వీసులు, వసతుల కల్పన విషయంలో శ్రద్ద పెట్టాలని సూచించారు.పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాల్లో కేసుల పాలవుతున్నాం, జైళ్లకు వెళ్తున్నాం. అయినా కార్మికులు మనని ఎందుకు గుర్తించటం లేదో పరిశీలించాలన్నారు. కార్మికుల మధ్య అనైక్యతను పెంచేందుకు కులం, మతం, ప్రాంత విభేదాలను సృష్టిస్తున్నదని చెప్పారు. ఈ కుట్రలను కార్మికులు. ప్రజలు అర్థం చేసుకునేలా చైతన్యాన్ని కల్పించాలని సూచించారు. కోరుకునేదేందంటే.. విషపూరితమైన పాలకులు కార్పొరేట్లకు యూనియన్లు పోరాటాలే లేని, స్వేచ్ఛాయుతమైన లాభార్జనకోసం పరిస్థితులను కల్పించటమే పాలకుల ధ్యేయమని చెప్పారు. పెట్టుబడిదారి వ్యవస్త గత 30 సంవత్సరాలుగా వ్యవస్థాగత పరాజయంలో ఉందని చెప్పారు.ఆ నేపథ్యంలోనే దూకుడు పెంచిందని గుర్తు చేశారు.లేబర్ కోడ్ల విషయంలో ప్రతిపక్షాలన్నీ వ్యతిరేకించాయి. దీనికి కారణం కూడా కార్మిక ఐక్య కారణమని చెప్పారు. ఇలాంటి పోరాటాలు మరిన్ని జరగాలని సూచించారు. మనం ఎక్కడున్నాం. ఎక్కడికి చేరాలి? అనేది చర్చించాలని ఆలోచించాలన్నారు. కార్మిక ఉద్యమం పాలకుల కుట్రలు అర్థం చేసుకుని కార్పొరేట్ల వారికి తాబేదార్లుగా ఉన్న పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ మహసభలో తగిన కార్యాచరణ చేస్తుందని తెలిపారు. కర్నాటకలో ఒక రోజు సమ్మెతో 12గంటల పనివిధానాన్ని తిప్పికొట్టారని గుర్తు చేశారు.పోరోటాలు, ఆందోళనలను మరింత ఉధృతం చేసేందుకు తగిన విధంగా చర్చలు జరపాలను సూచించారు.

## అక్కపల్లిగూడెంలో సీపీఎం సర్పంచ్ అభ్యర్థి అనిల్‌ను గెలిపించాలి

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ పిలుపు**



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, 08 డిసెంబర్ :గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అక్కపల్లిగూడెం గ్రామంలో సీపీఎం-కాంగ్రెస్ పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి బొమ్మగళ్ళ అనిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ పిలుపునిచ్చారు.మండల పరిధిలోని అక్కపల్లిగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల సమావేశం కడుదుల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎండి.అబ్బాస్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారం,గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు.గత ఐదేళ్లుగా అక్కపల్లిగూడెంలో సీపీఎం తరఫున సర్పంచ్‌గా కొనసాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత పార్టీకి దక్కుతుందని తెలిపారు.నిస్వార్థంగా గ్రామాభివృద్ధికి సేవలందించే సీపీఎం సర్పంచ్ అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు.గ్రామంలో మరింత అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి బొమ్మగళ్ళ అనిల్ విజయం సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు,మండల కార్యదర్శి మునిగేల రమేష్,సర్పంచ్ అభ్యర్థి బొమ్మగళ్ళ అనిల్,మండల కమిటీ సభ్యులు ఐలయ్య, యార మోహన్,పార్టీ గ్రామ నాయకులు అనుముల ఎల్లయ్య, కూస అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

- హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి
- విద్యార్థులకు ఇబ్బందులు కలగద్దు
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



తెలుగు గళం న్యూస్ జనగామ ,08 డిసెంబర్ : ఎన్నికల నిర్వహణ కి సంబందించిన ప్రతీ ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల సంఘ నియమ నిబంధన లకు అనుగుణంగా జరగాలని జిల్లా ఎన్నికల



అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.దేవరుప్పుల,కొడకండ్ల,పాలకుర్తి మండలాల లో సోమవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు.దేవరొప్పుల,కొడకండ్ల,పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయలను సందర్శించి నామినేషన్ స్ట్రూట్ ని ప్రక్రియను పరిశీలించారు.రాష్ట్ర ఎన్నికల సంగం సూచించిన నియమ నిబంధనకు లోబడి స్ట్రూట్ ని ప్రక్రియ జరగాలన్నారు. ఎన్నికల విధులను నిర్వర్తించే అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమాలని తెలుసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్ బుక్ ను అందరికి ఇవ్వాలన్నారు.స్ట్రాంగ్ రూమ్,సీసీ కెమెరా ల ఏర్పాటు గురించి పలు సూచనలను ఇచ్చారు.కొడకండ్ల మండలం లోని...ఎస్సి బాలుర, బాలికల హాస్టల్ ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేసి... పరిసరాలను, వంట గదిని,బాలుర విద్యార్థుల గదులను పరిశీలించారు.ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని....తాజా కూరగాయలను,నాణ్యమైన వంట సరుకులను మాత్రమే వాడాలని సూచించారు. చలికాలం సందర్భంగా.... విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లు, తహసీల్దార్ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు



## సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి



తెలుగు గళం , 08 డిసెంబర్ :సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి అని సావిత్రిబాయిపూలే ఫాతిమాషేక్ జయంతుల ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి అని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో నేషనల్ OBC మోర్చ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, సి.పి.ఐ.పార్టీ నాయకులు జగన్నాథం, బహుజన నాయకులు శేషఫణి,కైలాష్ నాయక్, విద్యార్థి నాయకులు భరత్ కుమార్ ఆచారి,సీమకృష్ణ , పగడాల ఆనంద్ బాబు, వి.వి.నాయుడు, విజయ్ భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కుమార్ మాదిగ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయులు చదువుల తల్లులు, ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు సావిత్రిబాయి పూలే – ఫాతిమాషేక్ ల జయంతి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఆమె అన్నారు. 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి దళిత బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి భారతదేశంలో ఉన్న మహిళలందరికీ చదువుని అందించడమే కాకుండా సామాజిక సంఘసంస్కర్త గా కూడా వారు ఎన్నో సేవలు చేశారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సావిత్రిబాయి పూలేతో పాటు ఫాతిమా షేక్ ఆనాటి మత ఛాందస వాదుల దాడులను ఎదుర్కొని బాలికలకు విద్యను అందించడంలో సాహసోపేతమైన నిర్ణయం అని ఆమె అన్నారు. సావిత్రిబాయి పూలే అలాగే ఫాతిమా షేక్ లు మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారని అటువంటి మహనీయుల జయంతుల ను మన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించక పోవడం మహిళల పట్ల వివక్షత చూపడమే అని ఆమె తెలిపారు. 2025 వ సంవత్సరం జనవరి 3 వ తేదీన తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించారని,కానీ మన రాష్ట్రంలో నేటికీ ప్రకటించక పోవడం కూటమి ప్రభుత్వం బి.సి ల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం కాదా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మహిళల విద్య కోసం తన జీవిత కాలం కృషి చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని ఆమె లేని పక్షంలో మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలను చేపట్టవలసి వస్తుందని నాయకులు తెలిపారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టరు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షురాలు వగ్గ ఈరమ్మ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కటికే భాను ఆదోని డివిజన్ అధ్యక్షురాలు గుడిపి ఎలీశమ్మ , హసీనా (ఉపాధ్యాయులు), పాలెం రాధ, ఆకుతోట పద్మావతి, హుస్సేన్ బీ, తాటికొండ సుంకమ్మ , కొమ్ము పెద్దక్క షేకున్ బీ, మరియమ్మ , ఈడిగ రంగమ్మ , కళావతి, కన్యాకుమారి,చిరంజీవమ్మ అమీనాబీ, రేవతి, ఖాసీం బీ, దస్తగిరమ్మ , ఖాజాబీ, సులోచన, వెంకటలక్ష్మీ , జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

-టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి,పత్రిక కు అనుబంధ కాదు
-గత రాష్ట్ర,జిల్లా కమిటీలన్నీ రద్దు
-త్వరలో నూతన రాష్ట్ర,జిల్లా కమిటీల ఏర్పాటు
-వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య



తెలుగు గళం న్యూస్ ఖమ్మం/డిసెంబర్ 08 : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు.సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హెూటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు.టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు.జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు,సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు.ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు.జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యుజే నిరంతరం పోరాడుతోందని అన్నారు.జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు.ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా,పూర్తిస్థాయి స్వతంత్రతతో టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు.గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు.ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా,ప్రమాద బీమా,వేతన భద్రత,వృద్ధాప్య పెన్షన్,అక్రిడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని,అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు,మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు.జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో భాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి,కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్,అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర,జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు,త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి.వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి.గోపాల్,పాల్వాయి జానయ్య,రఘురాం,సాదిక్ పాషా,న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జనగాం జిల్లాలో నిశ్శబ్ద కాలం అమలు

● డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 11 మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రచారం నిషేధం



తెలుగు గళం న్యూస్ జనగామ , 08 డిసెంబర్ :గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జనగాం జిల్లాలో నిశ్శబ్ద కాలం (సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 11,2025న జరగనున్న పోలింగ్‌కు 44 గంటల ముందుగా, అంటే డిసెంబర్ 9 సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11 మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు,తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లోని సెక్షన్ 214 ప్రకారం ఈ నిబంధనలు అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ నిశ్శబ్ద కాలంలో ఎటువంటి బహిరంగ సమావేశాలు,సభలు,ఊరేగింపులు నిర్వహించడం నిషేధం.సినిమా,టెలివిజన్,సోషల్ మీడియా తదితర మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదు.సంగీత,నాటకాలు,వినోద కార్యక్రమాల ద్వారా ప్రచారానికి కూడా అనుమతి లేదు.ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సెక్షన్ 214(2) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.సంబంధిత శాఖల అధికారులు ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాల తాత్కాలిక మూసివేత

● మూడు దశల్లో అమలు-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



తెలుగు గళం న్యూస్ జనగామ , 08 డిసెంబర్ : గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ప్రజా శాంతి భద్రతలు కాపాడడం కోసం జిల్లాలో మద్యం దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ మేరకు,టీఎస్ ఎక్సైజ్ చట్టం-1968 నిబంధనల ప్రకారం ఎన్నికల పోలింగ్,కౌంటింగ్ సమయంలో జిల్లాలోని సంబంధిత మండలాల్లో ఎ4,2బి బార్లు,రెస్టారెంట్లు,కల్లు దుకాణాలను మూసివేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

దుకాణాల మూసివేత వివరాలు ఇలా ఉన్నాయి.

ఫేజ్-I మండలాలు-చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), రఘునాథపల్లి, జఫర్‌గఢ్, లింగాలఘనపూర్

మూసివేత-09-12-2025 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్,కౌంటింగ్ ముగిసే వరకు (11-12-2025)

ఫేజ్- II మండలాలు-జనగాం,నర్మెట్ట,తరిగొప్పుల,బచ్చన్నపేట

మూసివేత-12-12-2025 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ , కౌంటింగ్ ముగిసే వరకు (14-12-2025)

ఫేజ్-III మండలాలు-దేవరుప్పుల,పాలకుర్తి,కొడకండ్ల మూసివేత,15-12-2025 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ,కౌంటింగ్ ముగిసే వరకు (17-12-2025)ప్రజా శాంతి భద్రతల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు,ఆదాయ,ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో కఠిన పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు.ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలి

● కలెక్టర్ జితేష్ వి పాటిల్



తెలుగు గళం,చంద్రుగొండ, 08 డిసెంబర్ :చంద్రుగొండ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులందరూ ఒకరోజు ముందుగా మీ మీ మండలాల్లో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బ్యాలెట్ బాక్స్ లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఉండేదని ఇప్పుడు ఉద్దానికి అనుగుణంగా ఒకరోజు ముందుగానే తమ తమ మండలాల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల రోజు మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేసి మీ గ్రామపంచాయతీల ఆర్వోలకు అందజేస్తారు. అలాగే ముందుగా బ్యాలెట్ ఓట్లను లెక్కించిన తర్వాతనే ఓటర్ల ఓట్లను లెక్కిస్తారు అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అవసరమైతే ఎన్నికల అధికారులు మాక్ పోలింగ్ నిర్వహించుకుని అవగాహన పెంచుకోవాలన్నారు. మాక్ పోలింగ్ ద్వారా అధికారులందరికీ కొంతమేర అవగాహన కలుగుతుందన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైతే ఎప్పటికప్పుడు పోలీసు వారికి తమ ఇబ్బందులను తెలియజేసి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి ఎంపీడీవో బయ్యారపు అశోక్, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎన్నికల ఆర్ఓ లు, ఏఆర్ఓ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా కృషి

## -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

తెలుగు గళం న్యూస్ జనగామ డిసెంబర్ 8: రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో వంద శాతం ఓటింగ్ నమోదు కావాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో,ఓటర్లు కేవలం ఓటరు గుర్తింపు కార్డు (వోటర్ ఐడి) మాత్రమే కాకుండా,ఎన్నికల సంఘం అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదాన్ని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.గత గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో జరిగిన మూడు విడతల పోలింగ్‌లో 90.14 శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని గుర్తు చేశారు. ఈసారి ఆ శాతాన్ని మరింత పెంచి వంద శాతం ఓటింగ్ సాధించాలనే లక్ష్యంతో ప్రజలందరూ బాధ్యతగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఓటింగ్‌కు అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవే:-

1. ఆధార్ కార్డు (UIDAI)
2. PHC ఫోటో ఐడీ
3. డ్రైవింగ్ లైసెన్స్
4. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు,పీఎస్‌యూ,స్థానిక సంస్థల ఉద్యోగులకు జారీ చేసిన ఐడీ కార్డులు
5. బ్యాంకులు,TSCAB,జిల్లా సహకార బ్యాంకులు, కోఆపరేటివ్ సంస్థల ఉద్యోగుల ఐడీ కార్డులు
6. ప్రభుత్వ ఆరోగ్య పథక హెల్త్ కార్డులు
7. జాతీయ జనాభా నమోదు (RGI-NPR) గుర్తింపు పత్రాలు
8. ఎంఎన్‌ఆర్‌ఈజీఏ కార్మికుల జాబ్ కార్డు
9. ఈఎస్‌ఐసీ ఆరోగ్య బీమా కార్డు
10. మాజీ సైనికులు, వితంతువులు, వృద్ధుల పింఛను పత్రాలు (ఫోటోతో కూడినవి)
11. ఎమ్మెల్యేలు/ఎంఎల్‌సీలకు శాసనసభ/శాసన మండలి సచివాలయం జారీ చేసిన ఐడీ
12. ఫోటోతో కూడిన రేషన్ కార్డు
13. ఎస్సీ/ఎస్టీ/బీసీ ధృవపత్రాలు (ఫోటోతో కూడినవి)
14. స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు
15. ఆయుధ లైసెన్సు (ఫోటోతో కూడినది)
16. వికలాంగ ధృవపత్రం (ఫోటోతో కూడినది)
17. పార్లమెంట్ సభ్యుల లోక్‌సభ/రాజ్యసభ గుర్తింపు కార్డు.
18. ఫోటోతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు



అలాగే,ఓటర్లు తమ ఓటరు స్లిప్‌ను ఆన్‌లైన్ ద్వారా tsec.gov.in వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ఎవరూ ఓటు హక్కును కోల్పోవద్దని,ప్రజాస్వామ్య పటిష్ఠతకు ప్రతి ఓటు విలువైనదని ఆయన గుర్తు చేశారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



తెలుగు గళం న్యూస్ జనగామ , 08 డిసెంబర్ : జనగాం జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేపు ఉదయం 10 గంటలకు ఆవిష్కరించనున్న నేపథ్యంలో, సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లు,వేదిక సన్నాహకాలు,భద్రతా చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులకు ప్రత్యేక శిక్షణ

## -పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచనలు

తెలుగు గళం న్యూస్ జనగామ , 08 డిసెంబర్ :గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్న రిటర్నింగ్ అధికారి-2 (స్టేజ్-II) అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.పింకేష్ కుమార్,ఐఏఎస్ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా,పారదర్శకంగా నిర్వహించాలంటే అధికారులు ముందుగానే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకొని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.ఎన్నికల విధుల నిర్వహణలో ఏవైనా సందేహాలు,సమస్యలు తలెత్తిన వెంటనే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు.అదేవిధంగా,ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఫేజ్-1 లోని చిల్పూర్, ఘన్‌పూర్ స్టేషన్, జాఫర్‌గఢ్, లింగాలఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాలకు చెందిన ఎన్నికల విధుల అధికారులు సంబంధిత మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలకు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తేదీ & సమయం :-09-12-2025- ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు.



**ఫెసిలిటేషన్ కేంద్రాల వివరాలు:**

చిల్పూర్-ఎంపిడిఓ కార్యాలయం,చిల్పూర్

ఘన్‌పూర్ స్టేషన్-రైతు వేదిక, ఘన్‌పూర్ స్టేషన్

జాఫర్‌గఢ్-టిఎస్ మోడల్ స్కూల్,జాఫర్‌గఢ్ (రేగడి తండా సమీపంలో)

లింగాలఘన్‌పూర్-ఎంపిడిఓ కార్యాలయం,లింగాలఘన్‌పూర్


రఘునాథపల్లి-ఎంపిడిఓ కార్యాలయం,రఘునాథపల్లి

ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమ ఎలెక్షన్ డ్యూటీ ఆర్డర్,ఓటర్ ఐడీ కార్డు, ఫారం-14 (పోస్టల్ బ్యాలెట్ వినతి పత్రం)తో సంబంధిత కేంద్రాలకు హాజరవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ పొందిన వెంటనే అదే కేంద్రంలో ఓటు హక్కును వినియోగించి,సక్రమంగా సంతకం చేసిన డిక్లరేషన్‌తో పాటు బ్యాలెట్‌ను అదే రోజు అక్కడే సమర్పించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో

జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి శ్రీమతి మాధురి షా,డిఎల్పిఓ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లుగా మెరుగు రామరాజు,సురేందర్ రెడ్డి,నరసింహా మూర్తి పాల్గొని అధికారులకు శిక్షణ అందించారు.

# మొదటి విడత మండలాల్లో పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



తెలుగు గళం న్యూస్ హన్మకొండ, 08 డిసెంబర్ : హనుమకొండ జిల్లాలో ఈ నెల 11వ తేదీన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్ నుండి పై మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సర్పంచ్ మరియు వార్డు స్థానాలకు జరిగే పోలింగ్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చిన శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లు, గ్రామపంచాయతీ వారీగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, బడ్జెట్ తదితర అంశాలపై భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ ఎంపీడీవోలు వీరేశం, విజయ్ కుమార్, బాబులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ నెల 10న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద కౌంటర్లు, టెంట్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, 11న పోలింగ్ కేంద్రాలలో నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద టీవోటీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్‌ను సరిచూసుకోవాలని ఆదేశించారు.

**శిక్షణకు హాజరుకాకపోయిన ప్రిసైడింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు**

ఎన్నికల నిర్వహణకు సంబంధించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని ప్రిసైడింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు.భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు కేటాయించిన కొందరు ప్రిసైడింగ్ అధికారులు శిక్షణకు గైర్హాజరైన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డీఆర్‌డీఏ మేనేజర్ శ్రీను, జడ్పీ సీఈవో రవి, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల ప్రత్యేక అధికారులు అనసూయ, శ్రీనివాసులు, నరసింహస్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థిని పై జరిగిన అవమానకర ఘటనపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- **బేటీ బచావోబేటీ పడావో అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బాలికల భద్రత విషయంలో ఏం చేస్తుంది ?**
- **దళిత మహిళా స్కాలర్‌పై జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి**
- **మహిళా విద్యార్థుల భద్రతకు బలమైన వ్యవస్థలు ఏర్పాటు చేయాలి**
- **విశ్వవిద్యాలయల్లో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతుంది**
- **ఈ ప్రమాదకర ధోరణిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. - వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ, 08 డిసెంబర్ :బేటీ బచావో-బేటీ పడావో అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బాలికల భద్రత విషయంలో ఏం చేస్తుందంటూ వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లోకసభలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఇటీవల ఒడిశాకు చెందిన ఒక దళిత మహిళా,తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో బీఈడీ చదువుతున్న విద్యార్థినిని అవమానకరంగా వేధింపులకు గురిచేయడంతో ఆమె చదువు మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎంపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఈ విషయాన్ని ప్రశ్నోత్తరాల సమయంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లేవనెత్తారు. దేశంలోని విద్యాసంస్థల్లో బాలికలు,మహిళా విద్యార్థులపై ఇలాంటి ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.బేటీ పడావో అన్న నినాదం పాఠశాల గోడలకే పరిమితమా?విద్యాలయాల్లో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులకు రక్షణ ఎక్కడ? అని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కేంద్రాన్ని ప్రశ్నించారు.దేశంలో విద్యా సంస్థల్లో మహిళల భద్రతను కాపాడే వ్యవస్థలు ఎంత వరకు పనిచేస్తున్నాయో తెలియజేయాలన్నారు. అంతేకాకుండా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరో ముఖ్య అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు.వివిధ రాష్ట్రాల్లో,ప్రత్యేకించి విశ్వవిద్యాలయల్లో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరుగుతున్నదని ఎంపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఈ ప్రమాదకర ధోరణిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అయితే ఎంపీ డా.కడియం కావ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇవ్వకుండా ముందుకు సాగిపోవడంతో,డా.కావ్యతో పాటు పలువురు సభ్యులు "న్యాయం చేయాలి... జవాబు ఇవ్వాలి"అని డిమాండ్ చేస్తూ సభలో నిరసన వ్యక్తం చేశారు.దళిత మహిళా స్కాలర్‌పై జరిగిన ఘటనపై ప్రభుత్వం స్పందించాలని,మహిళా విద్యార్థుల భద్రతకు బలమైన వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేసారు.

# పోచమ్మ మైదాన్ సెంటర్‌లో నాకాబంది

## -ముమ్మరంగా వాహనాల తనిఖీలు



తెలుగు గళం న్యూస్ వరంగల్ , 08 డిసెంబర్ :పట్టణంలో భద్రతా ఏర్పాట్లలో భాగంగా పోచమ్మ మైదాన్ సెంటర్‌లో నాకాబందీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఏసీపీ ఇంతేజార్ గంజ్,సీఐ ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ నేతృత్వంలో వాహనాల విస్తృత తనిఖీలు నిర్వహించగా,డ్రైవింగ్ లైసెన్స్,వాహన పత్రాలు,హెల్మెట్,సీటుబెల్ట్ తదితర అంశాలను పోలీసులు పరిశీలించారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనదారులపై చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని,రహదారులపై సురక్షితంగా ప్రయాణించాలన్నారు.



# విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందించేందుకు సమిష్టి కృషి అవసరం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

తెలుగు గళం న్యూస్ హనుమకొండ, 08 డిసెంబర్ :జిల్లాలోని ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో మానసిక వికాసం, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టూడెంట్ వెల్‌నెస్ కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో మానసిక వికాసం,ఆత్మవిశ్వాసం పెంపొందించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మానసిక స్థైర్యంతో పాటు మంచి ఆహార అలవాట్లు, సురక్షిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థుల మానసిక వికాసం కోసం





నిపుణులతో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌లు నిర్వహించాలని సూచించారు.మెడికల్ ఆఫీసర్లు, పాఠశాలలు, గురుకులాల నుంచి ఒక్కో ఉపాధ్యాయుడితో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థుల మానసిక స్థితిని నాలుగు కేటగిరీలుగా– రెడ్, ఆరెంజ్, ఎల్లో, గ్రీన్గా గుర్తించి, సమస్యాత్మక స్థాయిలో ఉన్న పిల్లలకు సైకియాట్రిస్ట్, సైకాలజిస్ట్‌లతో కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య,జిల్లా సంక్షేమ అధికారి జయంతి,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్,డీటిడీవో ప్రేమకళ,సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి గౌస్ హైదర్,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్,గురుకుల విద్యాలయాల డీసీఓలు ఉమా మహేశ్వరి, ప్రసాద్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్,ఆర్సీఓ రాజ్ కుమార్, ఏఎంవో సుదర్శన్ రెడ్డి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ తదితర అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



తెలుగు గళం న్యూస్ఐనవోలు, 08 డిసెంబర్ : వరంగల్ జిల్లా ఐనవోలు మండలం లింగామారిగూడెం గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గాడుదుల రాములు బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కరించే దిశగా ముందుకు తీసుకెళ్తానని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని గ్రామంలో డ్రైనేజీలు గాని సిసి రోడ్లు గాని పింఛన్లు రానివారికి పించిని వచ్చేటట్లు చేస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని నేను హామీ ఇస్తున్నాను. గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న వార్డు సభ్యులుగ ఒకటో వార్డు గోరే సాహెబ్, రెండో వార్డ్ కలీం పాషా, మూడవ వార్డ్ షేక్ ముంతాజ్, నాలుగో వార్డ్ సమీనా, సుల్తాన్, ఐదో వార్డ్ కృష్ణమూర్తి, ఆరో వార్డు పిడుగుల కోమల, ఏడో వార్డు దామెర మల్లయ్య, ఎనిమిదో వార్డ్ గర్వందుల సుజాత, గుల్ మహేమ్మద్ మండల అన్వేష్ వారి వారి గుర్తులకు ఓటు వేసి సర్పంచ్ గుర్తు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే విజయాన్ని అందిస్తాయని, ఈ సందర్భంగా అన్నారు.

# రేగొండలో ప్రజా సంగమ యాత్రకు ప్రజల భారీ స్పందన

**సర్పంచ్ అభ్యర్థి వజ్ర - బిక్షపతికి ప్రజల ఆశీర్వాదాల వరద ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ, 08 డిసెంబర్ :రేగొండ గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొలెపాక వజ్ర–బిక్షపతి ప్రజా సంగమ యాత్రను ప్రబలంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల వేళ ఇంటింటి ప్రచారాన్ని మరింత వేగవంతం చేసిన ఆయన ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలు, గ్రామంలో ఎదురవుతున్న ఇబ్బందులు సమగ్రంగా తెలుసుకుంటున్నారు. ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుకుంటూ, వారు చెప్పే ప్రతీ విషయాన్ని శ్రద్ధగా విని ప్రజలతో అనుబంధం పెంచుకుంటున్నారు.గ్రామాభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న వజ్ర –బిక్షపతి, రేగొండను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం, శుద్ధమైన తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైట్లు, కాలువల సదుపాయం, సంక్షేమ పథకాల పారదర్శక అమలు, కోతులు–కుక్కల బెడద నివారణ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని తెలిపారు. తాను సొంతంగా ప్రతి సంవత్సరం 10 లక్షల రూపాయలు రేగొండ గ్రామపంచాయతీ కోసం తన కొడుకు ద్వారా సమకూర్చుకొని ప్రజల కోసం ఖర్చు పెడతానని ఆయన ప్రజలకు మాటను ఇచ్చారు.ప్రజా సంగమ యాత్రకు గ్రామ ప్రజలు విపరీతమైన స్వాగతం పలుకుతుండటంతో ప్రచారం మరింత వేగంగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో అభివృద్ధిని అందించగల నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ కత్తెర గుర్తుకు తమ విలువైన ఓటును ఉపయోగించాలని వజ్ర –బిక్షపతి ప్రజలను అభ్యర్థించారు.



ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి బలమైన నాయకత్వం అనివార్యమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు ఎంత అభివృద్ధి చెందాయో ప్రజలందరికీ తెలుసని, అదే ప్రజా సంక్షేమ పథకాల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుదల చేసిందని తీవ్ర విమర్శలు గుప్పించారు.అయన మాట్లాడుతూ,"ప్రభుత్వం ప్రజలకు చూపిన ఆరు గ్యారంటీలన్నీ ఫలితం లేకుండా పోయాయి. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి మాట తప్పారు. చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చారు. అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది" అని ధ్వజమెత్తారు.గ్రామస్థాయిలోనే ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, గ్రామాభివృద్ధి కోసం బీక్షపతిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రచార యాత్రలో స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్తులు భారీగా పాల్గొని వజ్ర – బిక్షపతికి తమ మద్దతు ప్రకటించారు.

# భారత క్రికెటర్లకు షాకిచ్చిన ఐసీసీ.. మ్యాచ్ ఫీజులో భారీ కోత..!



**తెలుగు గళం ,స్పోర్ట్స్ న్యూస్, 08 డిసెంబర్: విశాఖ వన్డేలో అదిరే విజయంతో సిరీస్ గెలుపొందిన టీమిండియా భారీ షాక్. స్లో ఓవర్ రేటు కారణంగా భారత జట్టుపై అంతర్జాతీయ క్రికెట్ మండలి భారీ జరిమానా విధించింది. సిరీస్‌లో రెండోదైన రాయ్‌పూర్ వన్డే లో నిర్ణీత సమయంలోపు ఓవర్లు పూర్తి చేయనుందన.. భారత క్రికెటర్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది ఐసీసీ. ఈ విషయాన్ని సోమవారం ఐసీసీ వెల్లడించింది.**

**స్వదేశంలో దక్షిణాఫ్రికాకు టెస్టు సిరీస్ సమర్పించుకున్న భారత జట్టు వన్డేల్లో మాత్రం పంజా విసిరింది. రాంచీ వన్డేలో ఉత్కంఠ విజయంతో సిరీస్‌లో బోణీ కొట్టిన టీమిండియా.. విరాట్ కోహ్లి(105), రుతురాజ్ గైక్వాడ్(102) శతకాల మోతతో రాయ్‌పూర్‌లోనూ ప్రత్యర్థికి పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. 359 పరుగుల రికార్డు లక్ష్యాన్ని సఫారీ టీమ్ మరో నాలుగు బంతులు ఉండగానే అందుకుని సిరీస్ సమం చేసింది. అయితే.. ఈ మ్యాచ్‌లో టీమిండియా 2 ఓవర్లు వెనకబడింది. ఈ విషయాన్ని గుర్తించిన రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఐసీసీ దృష్టికి తీసుకెళ్లారు.**


**ఐసీసీ నిబంధనల్లోని ఆర్టికల్ 2.22 ప్రకారం స్లో ఓవర్ రేటుకు జట్టు సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదే విషయమై విచారణ సందర్భంగా కెప్టెన్ కేఎల్ రాహుల్ తన పొరపాటును అంగీకరించాడు. టీమిండియా ఆటగాళ్లకు ఫైన్ విధించాలనే నిర్ణయాన్ని ఆన్ ఫీల్డ్ అంపైర్లు రాడ్ టక్నర్, రోహన్ పండిట్.. థర్డ్ అంపైర్ సామ్ నొగజ్‌స్కీ, ఫోర్త్ అంపైర్ జయరామన్ మదన్‌గోపాల్ ఆమోదించారు. దాంతో.. రాయ్‌పూర్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా భారత క్రికెటర్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది ఐసీసీ. కీలకమైన మూడో వన్డేలో 9 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది.**

# ఫిడే సర్క్యూట్‌లో విజయం.. కాండిడేట్స్ బరిలో ప్రజ్ఞానంద..!

**తెలుగు గళం ,స్పోర్ట్స్ న్యూస్, 08 డిసెంబర్ : భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద ఫిడే సర్క్యూట్ 2025 టోర్నీలో విజేతగా నిలిచాడు. లండన్ చెస్ క్లాసిక్ ఓపెన్‌లో ఆఖరి నిమిషంలో అడుగుపెట్టిన టీమిండియా స్టార్ సంచలన విజయాలు నమోదు చేశాడు. వచ్చే ఏడాది జరుగబోయే ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించాడు. ఫిడే ర్యాపిడ్, ఫిడే బ్లిట్జ్ రౌండ్ ఫలితాలతో సంబంధం లేకుండా కాండిడేట్స్ బెర్త్ సాధించాడు ప్రజ్ఞానంద.**

**ఫిడే సర్క్యూట్ 2025లో ప్రజ్ఞానంద సూపర్ ఫామ్ కొనసాగించాడు. హ్యాట్రిక్ విజయాలతో దూసుకెళ్లిన భారత స్టార్ మనదేశం నుంచి క్యాండిడేట్స్‌కు ఎంపికైన నాలుగో ప్లేయర్. అతడికంటే ముందు కోనేరు హంపి, దివ్యా దేశ్‌ముఖ్, ప్రజ్ఞానంద సోదరి ఆర్ వైశాలి ఈ మెగా టోర్నమెంట్‌కు అర్హత సాధించారు.**

**ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో టాప్3లో నిలవడం ద్వారా దివ్య, హంపి, వైశాలి బెర్తు దక్కించుకున్నారు. ఇతర దేశాల గ్రాండ్‌మాస్టర్లు.. అనిశ్ గిరి, ఫాబియానో కరౌనా, మథియస్ బ్లూబౌమ్, జవొఖిర్ సిందరోవాలు సైతం క్యాండిడేట్స్‌కు క్వాలిఫై అయ్యారు.**



# సినిమా న్యూస్







## ఆ వివాదస్పద హీరోయిన్ బయోపిక్ లో రష్మిక ?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందాన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రష్మిక మందాన, ఆ తర్వాత గీత గోవిందం సినిమా చేసి సక్సెస్ అందుకుంది. అనంతరం సరిలేరు నీకెవ్వరు, భీష్మ, పుష్ప లాంటి సినిమాలు చేసి పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయారు. అటు హిందీలో యానిమల్ సినిమా చేసి ఇండస్ట్రీని షేక్ చేశారు రష్మిక.

అలాంటి రష్మిక ఇటీవల ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సందడి చేశారు. ఈ సినిమాకు కూడా మంచి మార్కులు పడ్డాయి. ఇక త్వరలో మరోసారి వెంకీ కుడుముల దర్శకత్వంలో కొత్త సినిమా చేయబోతున్నారట రష్మిక. అలాంటి రష్మిక ఓ బయోపిక్ లో నటించేందుకు సిద్ధమైనట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. దివంగత నటి ప్రత్యూష బయోపిక్ లో రష్మిక మందాన నటించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ మేరకు ఓ దర్శకుడు చర్చలు జరుపుతున్నారట. అన్ని ఓకే అయితే త్వరలోనే అధికారిక ప్రకటన కూడా రానుందట. ఇది ఇలా ఉండగా 2002 సంవత్సరంలో నటి ప్రత్యూష ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆమె ఆత్మహత్య చుట్టూ అనేక రకాల వార్తలు వస్తూనే ఉన్నాయి. ఆమె మృతి అప్పట్లో సినిమా ఇండస్ట్రీని షేక్ చేసింది. అయితే అలాంటి నటి ప్రత్యూష బయోపిక్ లో రష్మిక నటిస్తే బాగుంటుందని కూడా సినీ విశ్లేషకులు చెబుతున్నారు.

## ‘అఖండ 2’ విడుదలపై ఫ్యాన్స్‌లో కొత్త ఆశలు..

### ఆ డేట్‌కి రావడం పక్కా

బాలకృష్ణ అభిమానులే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ యాక్షన్ డ్రామా ‘అఖండ 2’. డిసెంబర్ 5కు విడుదల కావాల్సిన ఈ చిత్రం, అనూహ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చివరి నిమిషంలో వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ పరిణామం ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేసింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన శుభ వార్త బయటకు వచ్చింది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ‘అఖండ 2’పై కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా చుట్టూ ఉన్న ఆర్థిక సమస్యలు ఇప్పుడు పరిష్కారమయ్యాయి” అని ఆయన తెలిపారు.

తన అంచనా ప్రకారం డిసెంబర్ 12న ‘అఖండ 2’ విడుదలయ్యే అవకాశముందని వెల్లడించారు. ఈ సినిమాకి ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని, మేకర్స్ వీలైనంత త్వరగా రిలీజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు అని అన్నారు. ఇక ఇదే సమయంలో సంవత్సరంలో మరో భారీ చిత్రం ‘హరిహర వీరమల్లు’ కూడా ఇలాంటి సమస్యల వల్లే ఆలస్యమై, చివరకు రిలీజ్ అయ్యిందని తమ్మారెడ్డి గుర్తుచేశారు. రిలీజ్ డిలే సినిమా ఫలితంపై ప్రభావం చూపుతుందా? అనే ప్రశ్నకు తమ్మారెడ్డి స్పష్టమైన సమాధానం ఇచ్చారు. సినిమా ఆలస్యమైందని రిజల్ట్ మారదు. ఓపెనింగ్స్ కూడా ఆశించిన విధంగానే వస్తాయి.

కానీ ముందుగా ప్రకటించిన తేదీకే విడుదలైతే ప్రేక్షకులు రెడీగా ఉండడం వల్ల మొదటి రోజు రెవెన్యూలో 3-4 కోట్ల తేడా ఉండొచ్చు.పెద్ద సినిమాలకు మొదటి మూడు రోజుల్లోనే రెవెన్యూ ఎక్కువగా వస్తుంది” అని అన్నారు. అంటే, డిలే ఉన్నా బాలయ్య బాక్సాఫీస్ పవర్ పెద్దగా ఉండదనేది ఆయన అంచనా. అఖండ 2 డిసెంబర్ 12 విడుదలపై వస్తున్న వార్తలు బలపడుతుండడంతో ఆస్ట్రేలియా, అలాగే కొంతవరకు ఓవర్సీస్ ప్రాంతాల్లో, ఈ చిత్రానికి సంబంధించి టికెట్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఇది చూస్తుంటే, మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్ పై అధికారిక ప్రకటన చేయబోతున్నారని అభిమానులు నమ్ముతున్నారు. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా భారీగా రిలీజ్ కావాల్సిన సినిమా నిర్మాతల పాత ఆర్థిక కమిట్‌మెంట్‌లు,ఫైనాన్షియర్ల క్లియరెన్స్ సమస్యలు మొదలైన కారణాలతో చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ నిర్ణయం ఫ్యాన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చింది.

## ఇక ఏడాదికి ఒక సినిమా..

### లోకేశ్ కనగరాజ్‌తో మూవీ పక్కా : అమీర్ ఖాన్

ఈ ఏడాది తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కూలీ. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయింది. నెట్టింట ట్రోల్స్ కూడా దర్శనమిచ్చాయి. కూలీ ఫలితంతో తన లోకేశ్ కనగరాజ్ నెక్ట్స్ డైరెక్టోరియల్ వెంచర్ ఖైదీ 2 ఇక ఉండకపోవచ్చంటూ ఊహాగానాలు కూడా మొదలయ్యాయి. ఈ కథనాల నేపథ్యంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశాడు.



కూలీలో కామియో రోల్‌లో మెరిసిన ఈ స్టార్ హీరో లోకేశ్ కనగరాజ్‌తో ఫుల్ లెంగ్త్ సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అమీర్‌ఖాన్, లోకేశ్ కనగరాజ్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయట. ఈ విషయాన్ని అమీర్ ఖాన్ స్వయంగా ప్రకటించడం విశేషం. తమ కాంబోలో సినిమా వస్తుందని.. ప్రస్తుతం నరేషన్ సెషెన్స్ కొనసాగుతున్నాయని అమీర్ ఖాన్ వెల్లడించాడు. అంతేకాదు తాను ప్రతీ ఏడాది ఒక సినిమా చేయాలని అనుకుంటున్నానని.. అయితే అనుకున్న విధంగా జరుగడం లేదన్నాడు. ఈ విషయంలో మరోసారి ఫెయిల్ కాకుండా తాను అనుకున్నట్టుగా సినిమా చేయాలని ఫిక్సయ్యాడట అమీర్ ఖాన్.తాను ముంబైలో ఉన్నప్పుడు లోకేశ్ కనగరాజ్ కథ చెబుతాడన్నాడు. ఏడాదికి సినిమా చేయాలనేది నా ఉద్దేశం. ఆ దిశగా నా వంతు ప్రయత్నం చేస్తానంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. ఇప్పుడు ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.